క్లుప్తంగా

అన్నప్రసాద వితరణ



బుచ్చిరెడ్డిపాళెంరూరల్: పట్టణంలోని రాఘవ రెడ్డి కాలనీ సమీపంలో హైవే వద్ద ఉన్న వెంక య్యస్వామి మందిరంలో శనివారం 500 మం దికి అన్నప్రసాద వితరణ చేశారు. ఏటా గొలగమూడిలో వెంకయ్యస్వామి ఆరాధనో త్సవాలు జరిగే సమయంలో మూడ్రోజుల పాటు విశేష పూజలు నిర్వహించి అన్నప్ర సాద వితరణ చేస్తునట్లు మందిరం నిర్వాహ కులు కత్తి కామేశ్వరమ్మ, కత్తి ప్రసాద్, కత్తి పెం చలయ్య తెలిపారు.

రావి ఆకుపై వెంకయ్యస్వామి



పొదలకూరు : పొదలకూరుకు చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు పచ్చా పెంచ లయ్య రావి ఆకుపై వెంకయ్యస్వామి చిత్రాన్ని గీశారు. గొలగమూడి వెంకయ్య స్వామి ఆరాధనోత్సవాలను పురస్కరిం చుకుని రావి ఆకుపై వెంకయ్యస్వామి చిత్రాన్ని తీర్చిదిద్దినట్లుగా ఆయన తెలిపారు.

అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి



మాట్లాడుతున్న తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య

కోవూరు: ప్రజాసమస్యల పరిష్కార వేదికలో రెవెన్యూ సమస్యలపై ప్రజలు అందజేసే అర్జీల పరిష్కారంపై వీఆర్వోలు ప్రత్యేక దృ ష్టి సారించాలని తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య అన్నారు. శనివారం ఆయన తన కార్యాలయంలో వీఆర్వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీఆర్వోలు గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనానికి సం బంధించి అర్హత కలిగి ఉండి వారి ఖాతాల్లో నిధులు జమకాని వారి వివరాలను సేకరిం చి అందజేయాలన్నారు.

డీకేడబ్ల్యూలో హెచ్ఐవీపై అవగాహన

నెల్లూరు (టౌన్): స్థానిక డీకేడబ్ల్యూ డిగ్రీ కళా శాలలో జిల్లా వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో హెచ్ఐవీ వ్యాధిపై విద్యార్థినులకు శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు నగదు బహుమతి, ప్రశంసాపత్రాలను అందజే శారు. కార్యక్రమంలో డీఎంహెచ్ఓ సుజాత, జిల్లా లెప్రసీ ఎయిడ్స్, టీబీ నివారణాధికారి ఖాదర్‌వలీ, కళాశాల ప్రిన్సిపల్ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దర్గా పవిత్రతను కాపాడుకుందాం

అనుమసముద్రంపేట: ఏఎస్‌పేటలోని ప్రము ఖ పుణ్యక్షేత్రమైన హజరత్ ఖాజానాయబ్ రసూల్ దర్గా పవిత్రతను కలిసికట్టుగా కాపా డుకుందామని ఆత్మకూరు డీఎస్పీ కే వేణు గోపాల్, ఆర్డీఓ భూమిరెడ్డి పావని అన్నారు. ఏఎస్‌పేటలోని కామాక్షి కల్యాణ మండపం లో కేర్‌సెంటర్స్, లాడ్జిల నిర్వాహకులతో శని వారం వారు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దర్గా పవి త్రతను కాపాడుకునేందుకు లాడ్జిల నిర్వాహ కులు, కేర్ టేకర్లు చట్టాలకు లోబడి పనిచే యాలన్నారు. దర్గాకు దేశ నలుమూలల నుంచి పర్యాటకులు వస్తుంటారని తెలి పారు. వీరికి అద్దె గదులను ఇచ్చే యజమా నులు తప్పనిసరిగా ఆధార్‌కార్డులను తనిఖీ చేయాలన్నారు. పూర్తిస్థాయిలో వివరాలను సేకరించాలన్నారు. ప్రతి లాడ్జిలో బాధ్య తగా సీసీకెమెరాలు బిగించాలన్నారు. దర్గా ప్రాంతంలో శాంతిభద్రతల సమస్యలు తలె త్తకుండా ఏమైనా సమస్యలు ఉంటే వెం టనే పోలీసుల దృష్టికి తీసుకురావాలన్నారు. బయట ప్రాంతాల నుంచి వచ్చే వ్యక్తుల విష యంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. కేర్ సెంటర్స్ నిర్వహించే నిర్వాహకులు మతిస్థి మితం లేని వ్యక్తుల వివరాలు పూర్తిస్థాయిలో నమోదు చేయాలని తెలిపారు. మానసిక రోగుల విషయంలో కేర్‌టేకర్ పూర్తిగా బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఏఎ స్‌పేటలో గంజాయిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో సీఐ వేమారెడ్డి, ఎస్సై సైదులు, తహ సీల్దార్ అనిల్‌కుమార్, ఎంపీడీఓ ప్రసన్న కుమారి, పోలీసు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకాశం పంతులు జీవితం ఆదర్శనీయం



మనుబోలు: మండల పరిషత్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ

మనుబోలు: ప్రకాశం పంతులు జీవితం ఆదర్శనీ యమని ఎంపీడీఓ నజీమున్నీసా అన్నారు.స్వాతం త్ర్య సమరయోధుడు, ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని మండల పరిషత్ కార్యాలయంలో శని వారం ఘనంగా నిర్వహించారు. టంగుటూరి చిత్ర పటానికి ఎంపీడీఓ పూలమాల వేసి ఘనంగా నివా ళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రకాశం పంతులు స్వాతంత్ర్య పోరా టంలో పాల్గొనడమే కాకుండా రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా పనిచేసి రాష్ట్రాభివృద్ధికి బీజం వేశారని కొనియాడారు. డిప్యూటీ ఎంపీడీఓ నారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

ఆంధ్రకేసరికి ఘన నివాళి

కోవూరు: స్వాతంత్ర్య సమరయోధులు, ఆంధ్ర రాష్ట్ర సీఎం టంగుటూరి ప్రకాశం పంతులు జయం తిని తహసీల్దార్ కార్యాలయంలో శనివారం ఘనం గా నిర్వహించారు. ప్రకాశం పంతులు చిత్రపటా నికి తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సంగ్రామంలో టం గుటూరి పాత్ర, సీఎంగా రాష్ట్రానికి అందించిన సేవలను స్మరించుకున్నారు. రీ సర్వే డిప్యూటీ తహ సీల్దార్ మధుసూదన్‌రావు, ఎన్నికల డీటీ సతీష్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, వీఆర్వోలు పాల్గొన్నారు.

⇨ కోవూరులోని గ్రంథాలయంలో గ్రంథాలయా ధికారి జే సురేంద్రరెడ్డి ఆధ్వర్యంలో టంగుటూరి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక పాఠశాల హెచ్‌ఎం కే భారతి ముఖ్యఅతిథిగా హాజరై ప్రకాశం పంతులు జీవిత విశేషాలను గుర్తుచేశారు. స్వాతంత్ర్య సంగ్రామంలో ఆంధ్రకేసరి రొమ్ము విరు చుకుని బ్రిటిష్ పాలకులకు ఎదురు నిలిచిన గొప్పన ధైర్యశాలి అని కొనియాడారు. ఆయన నిజాయితీ, నిబద్ధత, త్యాగం ప్రతిఒక్కరికీ ఆదర్శమన్నారు. నేటి యువత ఆయన ఆలోచనలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు.

ప్రకాశం పంతులు సేవలు మరువలేనివి

బుచ్చిరెడ్డిపాళెం రూరల్: మండల తహసీల్దార్ కార్యాలయంలో ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి ప్రకాశం పంతులు జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. టంగుటూరి చిత్రపటానికి రెవెన్యూ సిబ్బందితో కలిసి ఆర్ఐ శాంతిప్రియ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అభివృ ద్ధికి ప్రకాశం పంతులు చేసిన సేవలు మరువలేని వన్నారు. యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచిం చారు. తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



కోవూరు తహసీల్దార్ కార్యాలయంలో..



కోవూరు గ్రంథాలయంలో..



బుచ్చిరెడ్డిపాళెం తహసీల్దార్ కార్యాలయంలో టంగుటూరికి నివాళులర్పిస్తున్న సిబ్బంది

కాకాణిని కలిసిన వైఎస్సార్‌సీపీ నాయకులు



కాకాణి కలిసిన కోవూరు నాయకులు



కాకాణిని కలిసిన కసుమూరు నాయకులు

కోవూరు/వెంకటాచలం: మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డిని కోవూరు, సర్వేపల్లి నియోజకవర్గాలకు చెందిన పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు శనివారం కలిశారు. కూటమి ప్రభుత్వం మోపిన అక్రమ కేసు లతో 86 రోజుల పాటు రిమాండ్‌లో ఉండి బయ టకు వచ్చిన నేపథ్యంలో కాకాణిని నెల్లూరులోని ఆయన కార్యాలయంలో రాత్రి కోవూరు నియోజక వర్గ వైఎస్సార్‌సీపీ యువజన విభాగం అధ్యక్షుడు నల్లపరెడ్డి రజత్‌కుమార్‌రెడ్డి, ఏపీఎల్డీఏ చైర్మన్ గొల్లపల్లి విజయకుమార్, సీనియర్ నాయకులు కలువ బాలశంకర్‌రెడ్డి, పార్టీ కోవూరు మండలా ధ్యక్షుడు అత్తిపల్లి అనూప్‌రెడ్డి, నాయకులు దేవిరెడ్డి సాయి రెడ్డి, లీగల్‌సెల్ ప్రతినిధులు చెంచురెడ్డి, చంద్రశేఖర్ తదితరులు కలిసి పరామర్శించారు. అలాగే తాడేపల్లిలో కాకాణిని కసుమూరుకు చెం దిన వైఎస్సార్‌సీపీ నాయకులు శనివారం ఉదయం కలిశారు.

ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ అవసరం



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఏడీఎంహెచ్ఓ ఖాదర్‌వలి

కొడవలూరు: ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ అవ సరమని ఏడీఎంహెచ్ఓ ఖాదర్‌వలి అన్నారు. మం డలంలోని యల్లాయపాళెం జెడ్పీ ఉన్నత పాఠశా లలోని విద్యార్థులకు అంటు వ్యాధులు ప్రబలకుం డా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శనివారం అవ గాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏడీఎం హెచ్ఓ మాట్లాడుతూ హెచ్ఐవీ, టీబీ వంటి వ్యాధుల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్ర త్తలను తెలిపారు. పిల్లల ఎదుగుదలకు దోహద పడే ఆరోగ్య సూత్రాలను వివరించారు. వ్యక్తిగత పరిశుభ్రత విధిగా పాటించాలన్నారు. దోమలు కుట్టకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం పీహెచ్‌సీని సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమలో భాగంగా ఆస్పత్రి ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వైద్యా ధికారి కామాక్షయ్య, హెచ్‌ఎం మోహనరామలిం గయ్య, హెచ్ఈఓ కోటేష్, తదితరులు పాల్గొన్నారు.

ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు



ఎరువుల నిల్వలను పరిశీలిస్తున్న ఏడీఏ శ్రీదేవి



ముత్తుకూరులో ఎరువుల స్టాక్‌ను తనిఖీ చేస్తున్న వ్యవసాయాధికారులు

ముత్తుకూరు(పొదలకూరు) : కృత్రిమ కొరతను సృష్టించి ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని వ్యవసాయాధికారులు హెచ్చరించారు. ముత్తుకూరు మండలం బ్రహ్మ దేవం, ముత్తుకూరులోని ఎరువుల దుకాణాల్లో వ్యవసాయాధికారులు శనివారం తనిఖీలు నిర్వ హించారు. పొదలకూరు ఏడీఏ కే శివనాయక్ ముత్తుకూరు ఏఓ జ్యోత్స్నతో కలిసి ఎరువుల దుకాణాల రికార్డులను తనిఖీ చేసి స్టాక్‌ను పరిశీ లించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు తనిఖీలు చేపడుతు న్నామన్నారు. డీలర్లు రికార్డులను పక్కాగా ఉం చుకోవాలన్నారు. ఎమ్మార్పీకే ఎరువులను విక్ర యించాలన్నారు.

మనుబోలు: యూరియాను అధిక ధరలకు విక్ర యిస్తే ఎరువుల దుకాణాల లైసెన్స్‌లను రద్దు చేస్తామని నెల్లూరు ఏడీఏ శ్రీదేవి హెచ్చరిం చారు. జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు మండ లంలోని ఎరువుల దుకాణాలను శనివారం ఆమె తనిఖీ చేశారు. మనుబోలులోని రవి ఫర్టిలై జర్స్‌లో స్టాక్ రికార్డులు, బిల్ పుస్తకాలు, ఎరువుల నిల్వలను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యూరియాను ప్రభుత్వం నిర్ణయించిన ఎమ్మార్పీ ధర రూ.267 కే రైతులకు విక్రయించాలన్నారు. అధిక ధరలకు విక్రయించే డీలర్లపై చర్యలు తప్పవని హెచ్చరించారు. వచ్చే రబీ సీజన్‌కు యూరియా, ఇతర ఎరువుల కొరత రాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఆమె వెంట పొదలకూరు, మనుబోలు ఎంఏఓలు ప్రతాప్, వెంకటకృష్ణ, ఉన్నారు.

వెంకయ్యస్వామికి విశేష పూజలు



మనుబోలు: వెంకయ్యస్వామి ఆరాధనోత్సవాలను పురస్కరించుకుని మనుబోలు–చెర్లోపల్లి మార్గం లోని భగవాన్ వెంకయ్యస్వామి మందిరంలో శని వారం విశేష పూజలు నిర్వహించారు. అర్చకులు శ్రీనివాసులు ఆధ్వర్యంలో గణపతిపూజ, వెంకయ్య స్వామికి పంచామృతాభిషేకం, విశేషాలంకరణ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. హోమగుడం వేసి ధునిపూజ చేశారు. మధ్యాహ్నం భక్తులకు అన్నప్ర సాద వితరణ చేశారు. ఉభయకర్తలుగా వంకివోలు హరికృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు వ్యవహరించారు.

వెంకటేశ్వరస్వామికి పల్లకిసేవ

పొదలకూరు : పట్టణంలోని శ్రీనివాస లేఅ వుట్‌లోని లక్ష్మీ గోదా సమేత వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం దేవదేవేరు లకు విశేష పూజలు నిర్వహించారు. సాయం త్రం పల్లకిసేవ జరిపారు. వెంకటేశ్వరస్వామి విశేషాలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు.

క్రీడా పోటీలు ప్రారంభం

బుచ్చిరెడ్డిపాళెం రూరల్: పట్టణంలోని డీఎల్ ఎన్నార్ పాఠశాలలో ఈశా ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలను శనివారం ప్రారంభించారు. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి క్రీడా పోటీలను ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారు లను ప్రోత్సహించేందుకు ఈశా ఫౌండేషన్ వలంటీర్లు లాభాపేక్షలేకుండా క్రీడలు నిర్వహించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ తదితరులు పాల్గొన్నారు.

25న మహాధర్నా

నెల్లూరు (టౌన్): మెమో 57 అమలు చేయాలని కోరుతూ ఈనెల 25వ తేదీన విజ యవాడలో నిర్వహించే మహా ధర్నాను జయప్రదం చేయాలని బీటీఏ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి మణిసుబ్బు, మాస ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. 2004 సెప్టెంబర్ 1వ తేదీ కంటే ముందుగా నియామక ప్రక్రియ పూర్తయి పరిపాలనా కారణాల వల్ల అదే సంవత్సరం సెప్టెంబర్ తరువాత విధుల్లో చేరిన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వం మెమో 57 ప్రకారం పాత పెన్షన్‌ను అమలు చేయాల న్నారు. మెమో విడుదలై సంవత్సరాలు గడు స్తున్నా ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం పట్టించు కోలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం మెమో 57ను అమలు చేసి 11 వేలకుపైగా ఉపాధ్యాయులు, ఉద్యోగుల జీవి తాల్లో వెలుగులు నింపాలన్నారు. ఈ ధర్నాకు బీటీఏ సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు.

కవి రామకృష్ణకు పురస్కారం



పెరుగు రామకృష్ణ

నెల్లూరు(బృందావనం): నెల్లూరుకు చెందిన కవి డాక్టర్ పెరుగు రామకృ ష్ణను 'వరల్డ్ కాంగ్రెస్ ఆఫ్ పొయెట్స్' వారు 'ప్రెసిడెన్షియల్ మెడ ల్'కు ఎంపిక చేశారు. ఈ మేరకు సంస్థ అధ్యక్షుడు, మెక్సికోకు చెం దిన డాక్టర్ మారియా యూజెనీస్ సోబరీస్ శనివారం ప్రకటించారు. మెక్సికోలో వచ్చే సెప్టెంబర్ 21 నుంచి 26వ తేదీ వరకు జరుగ నున్న 44వ ప్రపంచ కవుల మహాసభలో ఆయన పురస్కారం అందుకోనున్నారు.

నమోదు చేసుకోండి



నెల్లూరురూరల్: జిల్లా ఆర్కెస్ట్రా, మ్యూజీషి యన్ అసోసియేషన్ పదవీకాలం ముగియ నున్న నేపథ్యంలో కొత్తగా ఎన్నికలకు ఓట్ల నమోదు చేసుకోవాలని అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ కోరారు. స్థానిక ప్రెస్‌క్ల బ్‌లో ఆయన శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. సెప్టెంబర్ 10వ తేదీలోపు పాత సభ్యులతో పాటు కొత్తగా చేరే సభ్యులు కూడా ఓటు హక్కు కోసం నమోదు చేసుకో వాలని కోరారు. కార్యక్రమంలో జీవన్, మదన్ మిశ్రా, భాస్కర్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



ప్రజలతో మాట్లాడుతున్న డ్వామా పీడీ గంగాభవాని

వెంకటాచలం: ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని డ్వామా పీడీ గంగాభవాని అన్నారు. మండలం లోని కాకుటూరు పంచాయతీలో శనివారం ఆమె పర్యటించారు. పారిశుధ్యం నిర్వహణను పరిశీ లించి ప్రజలకు సూచనలు చేశారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు ఆరో గ్యంగా ఉండాలంటే ఇంటి పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో 15 గ్రామ పంచాయ తీలను ఎంపిక చేసి డ్రైనేజీ కాలువలు లేని ఇళ్ల వద్ద పరిసరాలు పరిశుభ్రంగా ఉంచే కార్యక్రమా నికి శ్రీకారం చుట్టామని తెలిపారు. ఎన్ఆర్ఈ జీఎస్ పథకం ద్వారా రూ.6వేలు ఖర్చు చేసి పారి శుధ్య సమస్య తలెత్తకుండా చర్యలు చేపడతామ న్నారు. ఆమె వెంట ఏపీఓ శిరీష, సిబ్బంది ఉన్నారు.

గొలగమూడిలో కాకాణి పూజిత దంపతుల పూజలు



వైఎస్సార్‌సీపీ నాయకులు కొణిదెన విజయభాస్కర్ నాయుడు, మంచు శ్రీనివాసులునాయుడు, వెలిబో యిన వెంకటేశ్వర్లు, కిరణ్‌కుమార్, నాగేంద్ర, తదిత రులు ఉన్నారు.

వెంకటాచలం: గొలగమూడిలోని భగవాన్ వెంక య్యస్వామి మందిరాన్ని వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత దం పతులు శనివారం సాయంత్రం దర్శించుకున్నారు. ఆశ్రమ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అలాగే ఆంజనేయ స్వామి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమె వెంట వైస్‌ఎంపీపీ కనుపూరు కోదండరామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మందల వెంకటశేషయ్య, వెంకటా చలం మండల కన్వీనర్ కొణిదెన మోహన్‌నా యుడు, జెడ్పీటీసీ పోట్లూరు సుబ్రహ్మణ్యం,

పరిసరాల శుభ్రత పాటిస్తే వ్యాధులు దూరం



అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న మున్సిపల్ సిబ్బంది

బుచ్చిరెడ్డిపాళెం రూరల్: పరిసరాల శుభ్రత పాటిస్తే వ్యాధులు దరిచేరవని నగర పంచాయతీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ అన్నారు. పట్టణంలోని స్వర్ణాంధ్ర– స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా నూతన కూర గాయల మార్కెట్ నుంచి రెయిబో స్కూల్ వరకు శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతిఒక్కరూ తమవం తు సహకారం అందించాలని కోరారు. కమిషనర్ బాలకృష్ణ మాట్లాడుతూ దోమలతో మలేరియా, డెంగీ తదితర వ్యాధులు సంక్రమిస్తాయన్నారు. దోమలను అరికట్టేందుకు పరిసరాల పరిశుభ్రత, డ్రైడేను పాటించాలని సూచించారు. మెప్మా, నగర పంచాయతీ పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చవితి ఉత్సవాలకు అనుమతులు తప్పనిసరి



మాట్లాడుతున్న సీఐ రవినాయక్

ముత్తుకూరు(పొదలకూరు) : వినాయక చవితి సం దర్భంగా విగ్రహాలను ఏర్పాటు చేసి ఉత్సవాలను నిర్వహించే వారు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని కృష్ణపట్నం సీఐ రవినాయక్ తెలిపారు. ముత్తుకూరు పోలీస్ స్టేషన్‌లో ముత్తుకూరు ఎస్సై శ్రీనివాసులురెడ్డితో కలిసి శని వారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహిం చారు. సింగిల్ విండో పద్ధతిలో అనుమతులను సులభంగా మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఆన్‌లై న్‌లో నిబంధనల మేరకు దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి అనుమతులు మంజూరు చేస్తామ న్నారు. అనుమతులు పొందిన వారికి క్యూఆర్ కోడ్‌తో కూడిన స్టిక్కర్‌ను అందజేస్తామని, దాన్ని విగ్రహం వద్ద అతికించాలని సూచించారు. ట్రాఫిక్‌కు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విగ్ర హాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇతర మతాల వారికి ఇబ్బంది కలిగించేలా వ్యవహరించ కూడదన్నారు. డీజేలు, అశ్లీల నృత్యాలకు అనుమ తులు లేవన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే ఉత్సవ కమిటీలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. ఉత్సవాలను ప్రశాంతం వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆటపాటలతో బోధన



ప్రీస్కూల్ విద్యపై అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్ నాగభూషణమ్మ

కొడవలూరు: అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఆటపాటలతో కూడిన బోధనను అందించడం జరు గుతుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ టీ నాగభూష ణమ్మ తెలిపారు. మండలంలోని గౌతమ్‌నగర్ అం గన్‌వాడీ కేంద్రంలో ఎర్లీ చైల్డ్ ఎడ్యుకేషన్(ఈసీఈ) డేను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రంల్లో ప్రీసూ ్కల్ పిల్లలకు పాఠశాలలో చేరే సమయానికి ఉం డాల్సిన విద్యా సామర్థ్యాలను పెంపొందించడం జరుగుతుందన్నారు. అందుకు అవసరమైన సామగ్రిని అన్ని కేంద్రాలకు ప్రభుత్వం పంపిణీ చేయడం జరిగిందన్నారు. విద్యతో పాటు చిన్నా రుల్లో ఎదుగుదలపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందన్నారు. వయస్సుకు తగ్గ బరువు, ఎత్తు ఉన్నారా.. లేరా..అని గుర్తించి తగిన జాగ్ర త్తలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుజిత, మహిళా పోలీసు హర్షవర్ధిని, అంగన్‌వాడీ కార్యకర్త కే రాధిక, సహాయకురాలు డీ రాజేశ్వరి పాల్గొ న్నారు.

ఎరువుల యాజమాన్యంపై అవగాహన అవసరం



రైతులకు సూచనలిస్తున్న ఏడీఏ దేవసేనమ్మ

కొడవలూరు: ఎరువుల యాజమాన్యంపై రైతుల్లో అవగాహన అవసరమని జిల్లా వనరుల కేంద్రం ఏడీఏ వీ దేవసేనమ్మ సూచించారు. మండలంలోని మానేగుంటపాడులో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో వరి సాగులో యాజమాన్య పద్ధతులపై రైతులకు శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ ఎరువులను ఇష్టానుసారం గా వినియోగించడం వల్ల పంట దిగుబడులు గణనీ యంగా తగ్గుతాయన్నారు. వరిలో విత్తన శుద్ధి తప్ప నిసరన్నారు. పచ్చిరొట్ట సాగుతో భూమిలో సేం ద్రియ కర్బనాన్ని పెంపొందించుకోవడం ద్వారా గణనీయమైన దిగుబడులు సాధించవచ్చన్నారు. వరిలో నల్ల మచ్చలుంటే వరి నల్లి ఆశించినట్లు గ్రహించి వెంటనే నివారించుకోవాలన్నారు. లేని పక్షంలో గింజలు తాలుపోయి రైతులు తీవ్రంగా నష్టపోతారన్నారు. వరి నల్లి నివారణకు ఒబెరాన్ ఒక మి.లీ. లేదా హెక్సాకోనాజోల్ 2 మి.లీను లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఓ ఎస్ విజయలక్ష్మి, వీఏఏ వెంకటజాహ్నవి పాల్గొన్నారు.

వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని



రికార్డులను తనిఖీ చేస్తున్న ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ గురవయ్య

కోవూరు: విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని ఏపీ ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ (టెక్నికల్) కే గురవయ్య విద్యుత్‌శాఖ అధికారు లను ఆదేశించారు. కోవూరు విద్యుత్ డివిజన్ పరి ధిలోని తాలూకా ఆఫీస్ సబ్‌స్టేషన్‌ను శనివారం ఆయన తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి సిబ్బందికి సూచనలు చేసి మొక్కలను నాటారు. అనంతరం కోవూరు విద్యుత్ సబ్ డివిజన్ కార్యాల యంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. విద్యుత్‌లైన్ల నిర్వహణను సక్రమంగా చేపట్టి సరఫ రాలో అంతరాయాలు తలెత్తకుండా చూడాల న్నారు. లైన్‌లాస్‌లను తగ్గించాలన్నారు. అదనపు లోడు క్రమబద్ధీకరణకు ఏపీ విద్యుత్ నియంత్రణ మండలి 50శాతం రాయితీని అందిస్తోందని తెలిపారు. వినియోగదారులకు అవగాహన కల్పిం చి సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో కోవూరు ఈఈ కే రమేష్‌చౌదరి, డీఈఈలు మధుసూదన్‌రెడ్డి, సతీష్, సురేంద్ర, వెం కటేశ్వర్లు, ఏఈలు పాల్గొన్నారు.